RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ | మంగళవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 266 | సెప్టెంబర్ 23, 2025 | వెల : రూ.3-00



వ్యాయామ విద్య కళాశాలలో సమస్యలపై వినతి

3లో..




# మేమింతే..!?

- సీతక్క ఇలాకాలో గిదీ పరిస్థితి..!
- మంత్రి, సీఎండీ ఆదేశాలూ పక్కనపెట్టేస్తాం?
- విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై ప్రశ్నలు
- ములుగు సర్కిల్ ఆఫీసుకు మోక్షమెప్పుడో?
- మినిస్టర్ చొరవతో ప్రత్యేక ములుగు సర్కిల్‌కు సర్కారు ఉత్తర్వులు
- నెల రోజుల్లో ఉద్యోగుల విభజన చేయాలని సీఎండీ ఆదేశం
- ఇందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు..22 రోజులు గడుస్తున్నా ముందుకు కదలని ఫైల్!

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.! స్వయంగా మంత్రి ప్రత్యేకంగా కృషి చేసి, చొరవ తీసుకుని రాష్ట్ర సర్కారు నుంచి ఉత్తర్వులు జారీ అయ్యేలా చేసినా, సంబంధిత శాఖ సీఎండీ ఉద్యోగుల విభజనకు డెడ్‌లైన్ విధించినా సదరు పనులకు సంబంధించిన ఫైల్ ముందుకు కదలడం లేదనే విశ్వసనీయంగా తెలుస్తున్నది. కరెంటు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ల నిర్లక్ష్యం కొట్టిచ్చినట్టుగా కనిపిస్తున్నదనే ఆరోపణలు వినబడుతున్నాయి.

**– ప్రత్యేక పాలన ఆఫీసుకు అనుమతులు**

రాష్ట్రంలో జిల్లాల విభజన జరిగినా ములుగు జిల్లాకు ప్రత్యేక విద్యుత్ పరిపాలన భవనం లేకపోవడంతో విద్యుత్ పరిపాలన మొత్తం భూపాలపల్లి జిల్లా నుంచే కొనసాగేది. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్థానిక మంత్రి సీతక్క ఎంతో కృషి చేసి, ప్రత్యేకంగా చొరవ తీసుకుని.. ప్రత్యేక విద్యుత్ పరిపాలన కార్యాలయాన్ని ములుగులో ఏర్పాటు చేయాలని రాష్ట్ర సర్కారు నుంచి అనుమతులు తీసుకొచ్చారు. నూతన ములుగు సర్కిల్ ఉద్యోగుల భర్తీ కోసం కొత్త ఉద్యోగాలను సృష్టించడంలో కీలక పాత్ర పోషించారు.

**– గింత నిర్లక్ష్యమా?**

ఈ క్రమంలో కొత్త సర్కిల్, డివిజన్లలో ఉద్యోగుల విభజన ప్రక్రియ నెల రోజుల్లో పూర్తి చేయాలని సీఎండీ వరుణ్‌రెడ్డి ఈ నెల 1న ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి సంబంధించిన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో సీఈ హెచ్‌ఆర్డీ (టీజీఎన్పీడీసీఎల్ వరంగల్)ని చైర్మన్‌గా, భూపాల పల్లి ఎస్ఈ, భూపాలపల్లి డీఈ, ములుగు డీఈ, భూపాలపల్లి ఏవోలను కమిటీ సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు నెల రోజుల్లో డివిజన్లు, సర్కిళ్లు ఫార్మ్ చేసి నివేదికను కార్పొరేట్ ఆఫీస్‌కు పంపాలని స్పష్టం చేశారు. ఉత్తర్వులు వచ్చి 22 రోజులు గడుస్తున్నా ఇంత వరకు దానిపైన ఎలాంటి చర్యలు తీసుకోలే దని తెలుస్తున్నది. విశ్వసనీయ సమాచారం మేరకు ఇంతవరకు సదరు పనులకు సంబంధించిన ఒక్క ఫైల్‌పై కూడా కదలిక లేదని సమాచారం. దీంతో విద్యుత్ శాఖ ములుగు సర్కిల్ ఆఫీసు ఏర్పాటుకు మోక్షం ఎప్పుడు లభిస్తుందోననే చర్చ జరుగుతున్నది.

**–సీఎండీ ఉత్తర్వులే బేఖాతరు?**

మినిస్టర్ సీతక్క తన జిల్లాలో విద్యుత్ పరిపాలన భవనం ఉండాలని, తన జిల్లా ప్రజలు వేరే జిల్లాకు వెళ్లి తమ సమస్యలను చెప్పుకోవలసిన దుస్థితి రావద్దని ఎంతో కృషి చేసి ప్రత్యేక ములుగు సర్కిల్‌ను ఏర్పాటు చేస్తే, ఇందుకు సంబంధించిన పనులు చేయాల్సిన కమిటీ సభ్యులు దీనిపైన తమ వంతుగా ఎలాంటి తగు చర్యలు తీసుకోలేదని తెలుస్తున్నది. స్వయంగా సీఎండీ ఇచ్చిన ఉత్తర్వులనే కొంతమంది ఉద్యోగులు బేఖాతరు చేస్తున్నారని వారి కార్యాలయంలో చర్చలు సాగుతున్నాయి. మరో వారం రోజులతో నెల రోజుల గడువు ముగుస్తుంది. నెల రోజుల్లో పూర్తి చేయాల్సిన విధించిన డెడ్‌లైన్ కంప్లీట్ కానుంది. కాగా, మిగిలి ఉన్న ఈ వారం రోజుల్లో కొత్త సర్కిల్, డివిజన్లు ఏర్పాటు చేసి సిబ్బందిని బైఫర్‌కేట్ చేసి కొత్త డివిజన్, సర్కిళ్లలో పోస్టింగులు ఇచ్చి పంపిస్తారా..? లేదా 'మేమింతే' అన్నట్టుగా మంత్రి సీతక్క కృషినే కాకుండా స్వయంగా సంబంధిత శాఖ సీఎండీ ఆదేశాలను సైతం పట్టించుకోకుండా విద్యుత్ శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారా? అనేది వేచి చూడాలి..




## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమ వారం జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్.తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్ర మానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 24 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతు ందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యా యో ఎప్పటికప్పుడు సమీక్షించు కుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలం దించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## ఊరికి వెళ్తున్నారా ఇల్లు భద్రం

– ఎస్సై జక్కుల పరమేష్

**వేద న్యూస్,శాయంపేట:**



సెలవుల్లో సొంత గ్రామాలకు వెళ్తున్నారా అయితే మీ ఇల్లు జాగ్రత్త అని శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ తెలిపారు. ఇంటి నుండి బయటకు వెళ్తున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ ఉండే తాళం ,అలారం ఏర్పాటు చేసుకోవడం మంచిది అని అన్నారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్ స్టేషన్ లేదా మీ గ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వాలి అన్నారు .ఊరికి వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారం, వెండి ఆభరణాలు ,డబ్బులు బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవాలి తప్ప పక్కింటి వారికి ఇచ్చి మోసపోవద్దు అని సూచించారు. మీ వాహనాలు ఇంటి ఆవరణ లోనే పార్కు చేసుకోవాలి .ద్విచక్ర వాహనాలు తప్పనిసరిగా చైన్ తో లాక్ వేయడం మంచిది అని తెలిపారు. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్,సెక్యూరిటీ గార్డ్ సర్వెంట్గా నియమించుకోవాలని తెలిపారు. మీ ఇంట్లో స్వీయ రక్షణగా సీసీ కెమెరాలు అమర్చుకోవాలి ఆన్లైన్లో ఎప్పటికప్పుడు మీ ఇంటి పరిసరాలను లైవ్ లో మొబైల్ కు అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి ఇంటికి తాళం వేసిన తర్వాత కనబడకుండా వేయాలి ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని తెలిపారు. గ్రామాల్లో నగరాల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే డయల్ 100 కు ఫోన్ చేయాలని అని శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి

- గెలిచిన నాటి నుంచి ప్రజల్లోనే ఉన్నా
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్న సంక్షేమ పథకాలు అమలులో జాప్యం లేదు
- ఒకే రోజు సుమారు రూ.1.70కోట్ల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని

**వేద న్యూస్, హన్మకొండ:**




ప్రజలు విశ్వసించి గెలిపించిన రోజు నుంచి ప్రజల్లోనే ఉంటూ, వారి సమస్యలను వింటూ, అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నానని రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి రాజీ పడటం లేదని,పేదల కోసం, అణగారిన వర్గాల కోసం, ప్రతి కుటుంబం గౌరవంగా జీవించేందుకు కృషి చేస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ అంబేద్కర్ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్యతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా

135 మంది లబ్ధిదారులకు రూ. 1,35,15,600 విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. 128 మంది లబ్ధిదారులకు రూ. 43,28,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. 262 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఒకే రోజు దాదాపు రెండు కోట్ల విలువైన పథకాల లబ్ధి వరంగల్ పశ్చిమ ప్రజలకు చేరుకోవడం, కాంగ్రెస్ ప్రభుత్వమే సాధ్యపడింది. పేదల పెళ్లిళ్ల భారం తగ్గించడానికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆశీర్వాదం అవుతున్నాయన్నారు.

మిగతా 3వ పేజీలో..

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**వేద న్యూస్, శాయంపేట:**



ఇసుక రవాణా గురించి అవగాహనా కల్పిస్తున్న శాయంపేట మండల అధికారులు మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారుల తో పాటు లబ్దిదారులు పాల్గొన్నారు. శాయంపేట మండలంలో జరిగే ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులకు తరలించే ఇసుక రవాణా గురించి శాయంపేట అధికారులు సీఐ పి. రంజిత్ రావ్, శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్, తాసిల్దార్ ఆర్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో ఏ. ఫణి చంద్ర లబ్దిదారులకు అవగాహనా కల్పిస్తూ ఇసుక తరలించే వాహనాలకు లైసెన్స్ కలిగి ఉండాలని , కూపన్లు కలిగి ఉండాలని, ఇసుకను ఎక్కువ రేట్లకు అమ్మకూడదని తెలియజేసారు. ఇట్టి నియమాలను తప్పక పాటించాలి లేకపోతే కఠిన చర్యలు తీసుకోబడును అని అధికారులు వారిని హెచ్చరించారు.

వేద న్యూస్

మంగళవారం సెప్టెంబర్ 23, 2025

# జాగ్రత్తగా ఉండండి..

**– అంతర్ రాష్ట్ర దొంగలు సంచరిస్తున్నారు – మండల ప్రజలకు కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ సూచన**

**వేద న్యూస్, కమలాపూర్ :**

కమలాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో అంతర్ రాష్ట్ర దొంగలు, అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నారనే సమాచారం ఉందని కావున మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ సూచించారు. వీరంతా తాళం వేసిన ఇండ్లు, ఒంటరిగా నివసిస్తున్న వృద్ధులను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారని కావున ప్రజలు దసరా పండుగ సందర్భంగా వేరే ఊర్లకి వెళ్లాలనుకునే వారంతా తగిన జాగ్రత్తలు తీసుకొనే వెళ్లాలని అప్రమత్తంగా లేకపోతే నష్టపోయే ప్రమాదం ఉందని, గ్రామాలలో అనుమానాస్పదంగా తిరుగుతూ ఎవరైనా వ్యక్తులు కనిపించినట్లయితే డయల్ 100 నెంబర్ కి ఫోన్ చేసి పోలీసులకు అనుమానిత వ్యక్తులకు సంబంధించిన సమాచారం అందించాలన్నారు. మండల ప్రజలకు దొంగలు, దొంగతనాల గూర్చి అవగాహన కల్పించడానికి ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఆటోలో మైక్ సెట్



ఏర్పాటు చేసి మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఆటోను తిప్పుతూ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టినట్లు ఈ సందర్భంగా కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ తెలిపారు.

# ప్రధాని మోదీ జీవితం అందరికీ ఆదర్శం

## – ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

**వేద న్యూస్, హైదరాబాద్ :**

నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణతో కలిసి టీచర్స్ బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ బాల్యం, విద్యాభ్యాసం, రాజకీయం అరంగ్రేటం , సీఎంగా గుజరాత్ రాష్ట్రంలో, ప్రధానమంత్రిగా గత పదేండ్లుగా దేశానికి చేసిన పలు కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఫోటోలను వీక్షించారు. అనంతరం ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ " ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు, తీసుకున్న ఆపరేషన్ సింధూర్, అయోధ్యలో రామాలయం నిర్మాణం, త్రిపుల్ తలాక్ రద్దు, 317ఆర్టికల్ రద్దు లాంటి పలు సంచలనాత్మక నిర్ణయాలు,




మోదీ బాల్యం, విద్యాభ్యాసం, రాజకీయ నేతగా, సీఎంగా, పీఎంగా మోదీ ఘనతల గురించి తెలిసేలా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని " ఆయన అన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇద్దరు దొందు దొందే

**– బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ**

**వేద న్యూస్, శ్యాయంపేట :**

కాంగ్రెస్ బీఆర్ఎస్ ఇద్దరూ దొందూ దొందే అని మండల అధ్యక్షుడు నరహరి శెట్టి రామకృష్ణ అన్నారు. శాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు నియోజకవర్గంలో గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ప్రజాధనాన్ని దోచుకున్నారని అదేవిధంగా మండలంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలుఒకరిపై ఒకరు భూమి కబ్జా ఆరోపణ చేసుకుంటున్నారని ఈ రెండు పార్టీల చరిత్ర అవినీతి దోపిడేనని ప్రజా సమస్యలు గాలికి వదిలేసారని అక్రమం దోపిడీ వాళ్ల లక్ష్యమని మండలంలో చాలా ప్రజా సమస్యలు ఉన్నప్పటికీ వాటిని విస్మరించి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మండలంలో ఉన్న యూరియా సమస్య, ఆరు గ్యారెంటీలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఇప్పటివరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వకపోవడం చాలా విడ్డురమని ఇదేవిధంగా వీళ్ళ ప్రవర్తన కొనసాగితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా ఉపాధ్యక్షురాలు కోడెపాక స్వరూప, మండల




ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి ,జిల్లా నాయకులు ఉప్పురాజు, కొత్తపెల్లి శ్రీకాంత్, మంద సురేష్, మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, మండల కార్యదర్శి మేకల సుమన్, మండల కోశాధికారి కుక్కల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మి చెట్లను నాటిన గ్రామస్థులు

**వేద న్యూస్,బోయినిపల్లి :**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలోని బతుకమ్మ తెప్ప ఆవరణలో గ్రామస్థులతో కలిసి జమ్మి మొక్క నాటిన మాజీ సర్పంచ్ నందయ్య,మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్,చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా వెంకట్రావుపల్లి గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, దేవాలయలో పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో బతుకమ్మ తెప్ప వద్ద జమ్మి మొక్క నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామ ముద్దు బిడ్డ సంతోష్ కుమార్, ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్ర మంత మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడాలని వారు ఇప్పటికే కోట్ల మొక్కలు నాటి భావితరాలకు బాసటగా నిలుస్తున్నారు. అందులో భాగంగా దసరా దసరాకి జమ్మి మొక్క నాటాలని మన సంప్రదాయాన్ని కాపాడాలని ఊరు ఊరున గుడి గుడికి జమ్మి మొక్క నాటాలని తెలిపారు. అందులో భాగంగా ఈ రోజు మా గ్రామంలో బతుకమ్మ తెప్ప వద్ద జమ్మి చెట్టు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సాందేసారం రాజారాం, ఉపాధ్యక్షులు నల్లాల కమలాకర్, నర్సింగాపూర్ సొసైటీ వైస్ చైర్మన్ నల్లాల బాలరాజ్,మోకిడే హరీష్, కో ఆప్షన్ సభ్యుడు సావానపెల్లి నారాయణ, చెంచు ఎల్లారెడ్డి, తీర్తాల సదయ్య, పెంతల శివ, కొండ విక్కీ గౌడ్, జాల శివ, నల్లాల సత్తయ్య, గ్రామంలోని మహిళలు, పెద్దలు, పూజారి, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## అమ్మవారి దీక్షను స్వీకరించిన

# కేంద్ర మంత్రి బండి సంజయ్



**వేద న్యూస్, కరీంనగర్ :**

సోమవారం నుంచి ప్రారంభమైన శ్రీ దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి దేవాలయంలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అమ్మవారి దీక్ష స్వీకరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేక పూజల్లో పాల్గొని వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారి దీక్షను స్వీకరించారు. తెలంగాణ ప్రజలతో పాటు యావత్ అఖండ భారతీయులు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆ దేవి మాత దీవించాలని ప్రార్థించారు.

# హనుమాన్ నగర్ లో దుర్గ మాత



**వేద న్యూస్, మెట్ పల్లి :**

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్టుపల్లి రెవిన్యూ డివిజన్ మెట్టుపల్లి పట్టణం లో వెల్లుల్ల రోడ్ అభయ హస్త హనుమాన్ గుడి దగ్గర హనుమాన్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా దుర్గ శరన్న వరాత్రులు ఉత్సవం వెల్లుల్ల రోడ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వ ర గుడి దగ్గర నుండి అభయ హస్త హనుమాన్ వరకు అధిక సంఖ్యలో మాతలు మంగళ హారతులతో సన్నాయి మేళా-తాళలతో -కుటుంబ సమేతంగా అమ్మ వారి పాటలు పాడుతూ ఘనంగా దుర్గా మాత కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, హనుమాన్ నగర్ కాలనీ వాసులు, కుటుంబ సమేతం గా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసి పేరు-పేరునా అమ్మ వారి కృపకు పాత్రులు అయ్యారు.

# యూరియా పంపిణీ




**వేద న్యూస్, శాయంపేట:**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్,సహాయ వ్యవసాయ సంచాలకులు జగదీశ్వర్ రెడ్డి , టెక్నికల్ ఏవో కే కమలాకర్ , పరకాల ఏవో శ్రీనివాస్, ఏఇఓ అర్చన శాయంపేట మండలంలో ప్రాథమిక వ్యవసాయసహకార సంఘంలో యూరియా పంపిణిని పరిశీలించారు. నానో యూరియా వాడకం దానివల్ల కలిగే లాభాల గురించి రైతులకు అవగాహన కలిపించారు. ఇంకా అవసరం మేరకు యూరియా పంపిణి చేయబడుతుందని రైతుల ఆందోళన చెంద్దవద్దని సూచించారు.రైతువేదికలో వ్యవసాయశాఖ సిబ్బందికి పంట నమోదు, రైతు రిజిస్ట్రేషన్, యూరియా కూపన్ జారిచేయడంలో తగు సూచనలు చేసారు.


# వర్షకొండలో కొలువుదీరిన అమ్మవారు

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం :**

ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండలో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను సోమవారం ఘనంగా ప్రారంభించారు. దేవి శరన్నవరాత్రోత్సవాలను ముదిరాజ్ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు ఏకరూప దుస్తులు ధరించి భవానీ దీక్షలు చేపట్టారు. అమ్మవారి విగ్రహాన్ని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర నుండి అల్లూరి సీతా రామరాజు రోడ్డు వరకు శోభయాత్రగా తరలించి మండపంలో ప్రతిష్ఠించారు. వేదమంత్రాల మధ్య భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ అమ్మవారి సేవలో పాలుపంచుకున్నారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారి నామస్మరణతో భక్తులు సేవలో తరించనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రీ పిహెచ్ డి పరీక్ష


Office of the Controller of Examinations
KAKATIYA UNIVERSITY: WARANGAL - 506 009 (T.S.)
Accredited with 'A+' Grade by NAAC

No. 174/E9/KU/2025 Date: 20.09.2025

TIME-TABLE

The Pre-Ph. D Examinations will be held in the month of October, 2025 as per the schedule given below:

Time: From 02.00 p.m. to 05.00 p.m.

| DAY & DATE | PAPER | TITLE OF THE PAPER |
|---|---|---|
| 16-10-2025 (Thursday) | I | RESEARCH METHODOLOGY (Respective Subject) |
| 18-10-2025 (Saturday) | II | ELECTIVE PAPER (Specialization) |

Examination Centre:

1. (564) Department of Commerce & Business Management

ADDL. CONTROLLER OF EXAMINATIONS CONTROLLER OF EXAMINATIONS

Note: - 1) Any omission or clash in the Time-table may kindly be intimated to the Controller of Examinations, Kakatiya University, Warangal immediately.

*Cell Phones are strictly prohibited in the Examination premises*

**వేద న్యూస్,కేయూ క్యాంపస్:**

ప్రీ-పిహెచ్.డి పరీక్షలు పరిశోధక విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ నెలలో జరుగుతాయని కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కట్ల రాజేందర్ తెలిపారు. పరీక్షల సమయం మధ్యాహ్నం 02.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు మొదటి పేపర్ అక్టోబర్ 16 గురువారం రోజున పరిశోధనా పద్ధతి, రెండవ పేపర్18 శనివారం రోజున ఎలక్టివ్ పేపర్ ల పరీక్షల నిర్వహణ ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు.

# గెజిటెడ్ ఉద్యోగుల ఎన్నికలు నిర్వహించండి




**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

కాకతీయ విశ్వవిద్యాలయం గేజిటేడ్ ఉద్యోగుల సంఘం పదవి కాలం పూర్తయినందున నూతన సంఘం ఎన్నుకోవటానికి నోటిఫికేషన్ ఇవ్వాలని రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంకు వినతి పత్రం ఆసంఘ భాధ్యులు డాక్టర్ ఎస్. సుజాత, డాక్టర్ హబీబుద్దిన్ తెలిపారు. దీనికి సంబందించిన వినతి పత్రాన్ని రిజిస్ట్రార్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్. రాము, కే. శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# కేయూ ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ పరీక్షలు

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**


Office of the Controller of Examinations
KAKATIYA UNIVERSITY: WARANGAL - 506 009 (T.S.)

No. 171 /E9/KU/2025 Date: 12-9-2025

TIME TABLE

M.Sc. 5-YEAR INTEGRATED (CHEMISTRY & BIO-TECHNOLOGY) COURSE
II-SEMESTER EXAMINATIONS TO BE HELD IN THE MONTH OF SEPTEMBER, 2025

Exam Centre: Dept. of Chemistry, University College, KU Campus, Warangal.

TIME: From 02.00 p.m. to 05.00 p.m. (NEW SYLLABUS)

| DATE & DAY | PAPER | TITLE OF THE PAPER |
|---|---|---|
| 07-10-2025 | I | English Language (ENG) |
| 09-10-2025 | II | Second Language (TEL) |
| 13-10-2025 | III | Mathematics – II / Biology – II |
| 15-10-2025 | IV | Computer Science |
| 17-10-2025 | V | Chemistry |
| 22-10-2025 | VI | Biophysical & Biochemical Techniques |

TIME: From 02.30 p.m. to 05.00 p.m. (OLD SYLLABUS)

| DATE & DAY | PAPER | TITLE OF THE PAPER |
|---|---|---|
| 07-10-2025 | I | English Language |
| 09-10-2025 | II | Second Language |
| 13-10-2025 | III | Community Development |
| 15-10-2025 | IV | Computer Science |
| 17-10-2025 | V | Mathematics |
| 22-10-2025 | VI | Physics |
| 24-10-2025 | VII | Chemistry |

ADDL.CONTROLLER OF EXAMINATIONS CONTROLLER OF EXAMINATIONS

Note: 1) Any omission or clash in the Time-Table may kindly be intimated to the Controller of Examinations, Kakatiya University, Warangal, immediately.

*Cell Phones are strictly prohibited in the Examination premises*

CamScanner

కాకతీయ విశ్వవిద్యాలయం ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ నాలుగో సెమిస్టర్ పరీక్షల తేదీలను కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ తెలిపారు. అక్టోబర్ 8వ తేదీ నుండి 23వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని, పరీక్షా కేంద్రం కాకతీయ విశ్వవిద్యాలయంలోని కెమిస్ట్రీ విభాగంలో నిర్వహిస్తామని తెలిపారు.

# బాలా త్రిపురసుందరిగా భద్రకాళి అమ్మవారు

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**



ఓరుగల్లు వాసుల ఇలవేల్పు శ్రీభద్రకాళి అమ్మవారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రులు వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. దేవీ శరన్నవరాత్రులలో భాగంగా తొలిరోజు (సోమవారం)అమ్మవారు బాలా త్రిపురసుందరి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. బాలత్రిపుర సుందరీ అలంకరణలో కొలువైన అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు ఆలయానికి భారీగా తరలివచ్చారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

# వ్యాయామ విద్య కళాశాలలో సమస్యలపై వినతి

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**




కాకతీయ విశ్వవిద్యాలయంలోని వ్యాయామ విద్యా కళాశాలలోని వివిధ సమస్యలపై సోమవారం నాడు కేయూ రిజిస్ట్రార్ కు వ్యాయామ విద్యా విభాగానికి చెందినవారు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వరంగల్ జిల్లాలోని ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు, ప్రభుత్వ పాలనా శాస్త్ర పరిశోధక విద్యార్థి మట్టెడ కుమారస్వామి మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలోనీ వ్యాయామ విద్యా కళాశాలలో విద్యను బోధించుటకు పేపర్ వైజ్ నోటిఫికేషన్ ద్వారా వ్యాయామ విద్యా కళాశాలలో విద్యను బోధించిన వారిలో ఎవరైనా అనర్హులు ఉన్నట్లయితే వారిని గుర్తించుటకై విశ్వవిద్యాలయంలోని ఉన్నతాధికారులచే కమిటీని నియమించి దానిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి, ప్రస్తుతం పేపర్ వైజ్ ఆ విద్యను బోధిస్తున్న వారిలో ఎవరైనను నిబంధనలను అతిక్రమించి విద్యను బోధించినట్లు నిరూపణ జరిగిన ఎడల వారిపై వెంటనే క్రమశిక్షణ, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. దాదాపు గత రెండు నెలల క్రితం కాకతీయ విశ్వవిద్యాలయంలోని వ్యాయామ విద్యా కళాశాలలో పేపర్ వైజ్ నోటిఫికేషన్ ద్వారా విధులలో చేరి తరగతి గదిలో విద్యను బోధిస్తున్న ఫిజికల్ డైరెక్టర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ విద్యను బోధించుట నిలిపివేయించి దాదాపు నెల రోజుల తర్వాత అట్టి ఫిజికల్ డైరెక్టర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ గారిని మళ్లీ విద్యను బోధించుటకు అనుమతించారు. ఇట్టి విషయంపై కూడా వారు మాట్లాడుతూ విద్యను బోధిస్తున్న వ్యక్తిని విశ్వవిద్యాలయము, యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్ , నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ లలోని ఏ నిబంధనలను అనుసరించి అట్టి వ్యక్తిని విద్యను బోధించుటను నిలిపివేశారు, ఏ నిబంధనల ప్రకారం అట్టి వ్యక్తికి విద్యను బోధించుటకు అనుమతించారు అనే విషయంపై కూడా విశ్వవిద్యాలయంలోని ఉన్నతాధికారులచే ఒక కమిటీని నియమించి ఇట్టి విషయంలో ఏ అధికారి, ఉన్నతాధికారి తప్పిదం ఉన్నట్లయితే అట్టి అధికారి , ఉన్నతాధికారిపై కూడా తగు చట్టరీత్యా చర్యలు తీసుకొని వ్యాయామ విద్య విభాగంలో భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు జరగకుండా చూడాలని తెలిపారు. గత సెమిస్టర్ లో విద్యను బోధించడం కోసం ఎంపిక చేసిన అభ్యర్థులను విద్యను బోధించడం నిలిపివేయించి ప్రస్తుతం జరుగుతున్న సెమిస్టర్ లో విద్యను బోధించుటకు నూతనంగా పేపర్ వైజ్ నోటిఫికేషన్ ను వెంటనే విడుదల చేసి అర్హులైన అభ్యర్థులను మాత్రమే విద్యను బోధించుటకు ఎంపిక చేయాలని మట్టెడ కుమారస్వామి రిజిస్ట్రార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్యా విభాగానికి చెందిన పుల్ల ప్రవీణ్ కుమార్ గూడెం శంకర్ పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి అలయానికి సింహ వాహనం అందజేత

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం :**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తిలో దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అతి పురాతన ఆలయమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విజయదశమి బ్రహ్మోత్సవాలకు స్వామివారి సేవ ఊరేగింపుకు ఉపయోగించే వాహనాల్లో భాగంగా ఒకటైన సింహ వాహనాన్ని మాజీ దేవాలయ కమిటీ అధ్యక్షుడు పట్నం నర్సయ్య కుమారుడు పట్నం నరేష్ అనుజా దంపతులు సోమవారం సింహవాహాన్ని ఆలయానికి అందజేశారు. ప్రధాన అర్చకులు మంత్ర రాజం శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ కమిటీ అధ్యక్షుడు పట్నం నర్సయ్య, మాలెపు రమేష్, కారం ఇద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి




వైద్య అత్యవసర సమయంలో సీఎంఆర్ఎఫ్ ప్రాణరక్షకంగా నిలుస్తోందన్నారు. సొంత ఇల్లు లేని వారి ఇల్లు లేని నిరుపేదలకు 'ఇందిరమ్మ ఇల్లు'తో స్వంత గృహం కల నెరవేరుతోంది అని తెలిపారు. ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకే నిదర్శనం అని నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రతిపక్ష పార్టీలకు ప్రజల సమస్యలు కనబడవు. వారు చేసే పని ఒక్కటే అబద్ధపు ప్రచారం. ప్రజల మనసులో అనుమానాలు కలిగించడం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కష్టతరంగా ఉన్నా, సంక్షేమ పథకాల కోసం ఒక్క రూపాయి కూడా తగ్గించలేదు. కానీ, ప్రతిపక్షాలు మాత్రం అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే పని చేసుకుంటున్నాయి. 20 ఏళ్ల పాలనలో వరంగల్‌ను వెనుకబాటులోకి నెట్టినవారు నేటి బోధకులు కావడం దురదృష్టకరం. స్వరాష్ట్రం పేరుతో స్వలాభం చూసినవారు, పేదల ఆత్మగౌరవం పేరుతో మోసం చేసినవారు నేడు మంచివారమని చెప్పుకోవడం హాస్యాస్పదం. వారిని ప్రజలే గద్దె దింపారు, మళ్లీ గద్దెపైకి రానివ్వరు" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# వీధి లైట్లు లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు

**వేద న్యూస్, చొప్పదండి:**



చొప్పదండి 6వ వార్డ్ లో మంచి నీళ్లకు పోయే దారిలో ఎస్టి సామాజిక వర్గం కాలనీలో కనీస వసతి లేక వారిని మున్సిపల్ అధికారులు చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు విద్యుత్ నిర్లక్ష్యం వల్ల నిత్యం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. రాత్రి సమయంలో బయటకు వెళ్లాలి అంటే ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు, రాత్రి సమయంలో బయటకి వెళ్లి నిత్య అవసరాల కోసం వెళ్లాలంటే భయం గుప్పిట్లో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్తున్నారు. ఇక్కడ చాలా విషపూరితకమైన కీటకాలు నిత్యం సంచరిస్తున్నాయి. వీధి దీపాలు లేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కాలనివాసులు బిక్కు బిక్కుమంటు జీవనం కొనసాగిస్తున్నారు. వెంటనే ఇక్కడి పరిస్థితిలను గుర్తించి వారికి వీధి దీపాలు కల్పించాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులను, పలుమార్లు మున్సిపల్ సిబ్బంది, అధికారులకు, విద్యుత్ అధికారులకు విన్నవిన్నవించిన పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా రాజకీయ నాయకుల కనుసందులో వారి సొంత లబ్దికోసం కోసం వారికి నచ్చిన దగ్గర వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్నారు రాజకీయ నాయకులు. ఇలాంటివి వెంటనే అధికారులు గుర్తించి ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థలాల్లో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక 6వర్డ్ ప్రజలు కోరుతున్నారు.

# పరామర్శ



**వేద న్యూస్, మెట్ పల్లి :**

మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సొంత సోదరుడు కూన గంగాధర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం వారి నివాసంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ సేల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా..టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్,శంకర్, కోరే రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు .

## బడాబాబుల కబ్జాలపై
# హైడ్రా ఉక్కుపాదం

**వేద న్యూస్ డెస్క్:**

బడా బాబుల కబ్జాలపై హైడ్రా ఆదివారం ఉక్కుపాదం మోపింది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారంలో పెద్ద మొత్తంలో ప్రభుత్వ భూమిని కాపాడింది. సర్వే నంబరు 307తో పాటు పలు సర్వే నంబర్లలో ఉన్న 317 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాల చెర నుంచి విముక్తి కల్పించింది. ప్రభుత్వ భూమిలో వెలిసిన వెంచర్లను, లే ఔట్లను తొలగించింది. స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో తిష్ట వేసిన కబ్జాదారుల భరతం పట్టింది. ఇదే సర్వే నంబరు చుట్టూ కబ్జాలు జరగగా.. ప్రగతినగర్ వైపు ఏకంగా లేఔట్‌లు, వెంచర్లు వేశారు. ఇందులో రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ యజమానులు, కొంతమంది అధికారులు ఉన్నారు. 12 ఎకరాలలో వెలిసిన వెంచర్‌తో పాటు.. 20 ఎకరాల మేర ఉన్న లే ఔట్‌ను తొలగించింది. అందులో తాత్కాలికంగా బడాబాబులు వేసిన షెడ్డులను, ప్రహరీలను కూల్చివేసింది. ప్రభుత్వ భూమిలో రహదారుల నిర్మాణం, కరెంటు కనెక్షన్లు ఇలా దర్జాగా సాగిపోయిన బడాబాబుల దందాకు హైడ్రా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఆక్రమణలను తొలగించిన తర్వాత చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తోంది.

– పేదల పేరిట కబ్జాలు మరోవైపు..

ప్రగతినగర్‌వైపు బడాబాబులు ఏకంగా వెంచర్లు, లే ఔట్లు వేస్తే.. గాజులరామారం సర్వే నంబర్లు 329/1, 342 లో ఉన్న ప్రభుత్వ భూమిని 60 గజాలు, 120 గజాల ప్లాట్లచొప్పున పేదలే లక్ష్యంగా పెట్టుకుని అమ్మేసుకున్న రౌడీషీటర్లు, స్థానిక చోటమోటా నాయకులు, గుండాగిరి, దాదాగిరితో బతుకుతున్న మరికొందరికి కూడా హైడ్రా చెక్ పెట్టింది. జగద్గిరిగుట్ట పోలీసు స్టేషన్‌లో రౌడీషీట్ ఉన్న షేక్ అబిద్ ఏకంగా లక్ష్మి మురళి హుస్సేన్ పేరుమీద ప్లాట్ల విక్రయాలు జరిపారు. బోడాసు శ్రీనివాస్(డాన్ సీను), ఏసుబాబు, సయ్యద్ గౌస్ బాబు, మనీష్, దేవా ఇలా ఎవరికి వారు ఆక్రమించేసి ప్లాట్లుగా అమ్మేసుకున్న వారికి హైడ్రా ఆదివారం చెక్ పెట్టింది. స్థానిక రెవెన్యూ అధికారులు కూడా వీరికి సహకరించినట్టు సమాచారం. దీనిపై పూర్తి స్థాయిలో హైడ్రా విచారణ చేపట్టింది. 60, 120 గజాల చొప్పున ప్రహరీ నిర్మించి.. అందులో ఒక గదిని కట్టి.. కిరాయి లేకుండా ఒక కుటుంబానికి అద్దెకు ఇవ్వడం.. కొనుగోలుదారుడు దొరికిన తర్వాత ఆ ప్లాట్‌ను అమ్మేయడం.. తర్వాత మరో ప్లాట్ ఇలా సాగిపోయిన కబ్జాలకు హైడ్రా చెక్‌పెట్టి... ఆక్రమణల దందాకు బ్రేకులు వేసింది.

వేద న్యూస్

మంగళవారం సెప్టెంబర్ 23, 2025

# సంపాదకీయం

మధునాపంతుల స్ఫూర్తి చిహ్నం ఆంధ్రీ కుటీరం

ఫ్రెంచి యానాం పట్టణ గ్రామానికి అతి సమీపంలో ఉన్న కుగ్రామం పల్లిపాలెం. ఇక్కడి నుంచే ఆంధ్ర పురాణం కావ్యకర్త మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి గారు తన సాహిత్య ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆయనే దాదాపు ఏడున్నర దశాబ్దాల క్రితం ఈ ఊరిలో 'ఆంధ్రీ కుటీరం'ను ప్రారంభించారు. ప్రాంతాలతో సంబంధం లేకుండా అన్ని ప్రాంతాలకు చెందిన కవులు, రచయితలు ఈ గ్రామం వచ్చి, ఆంధ్రీ కుటీరంలో తమ సాహిత్య సంపదను పంచుకున్నారు. ఈ కుటీరాన్ని, దాని తరపున జరిగిన సాహిత్య సేవని ఇప్పుడు మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి గారి తమ్ముడి కుమారుడు మధునాపంతుల సత్యనారాయణ నేటికీ కొనసాగిస్తున్నారు. ఆంధ్రీ కుటీరం నిర్వహణ గురించి, దాని ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాల గురించి సత్యనారాయణ గారితో జరిపిన సంభాషణ ఇది. కోనసీమ జిల్లాలో మారుమూల ఉన్న ఈ పల్లిపాలెంలో ఆంధ్రీ కుటీరం గురించి, ఇక్కడికి వచ్చిన గొప్ప సాహితీవేత్తల గురించి, మీరు ఇప్పుడు చేస్తున్న కార్యక్రమాల గురించి చెప్పండి? కాకినాడ జిల్లా, కాజులూరు మండలం, పల్లిపాలెం మా స్వగ్రామం. శతాబ్దాల క్రితం ఇక్కడకు వచ్చి మా కుటుంబాలు స్థిరపడ్డాయి. భిషగ్రత్న మధునాపంతుల సత్య నారాయణ మూర్తి %-% లక్ష్మమ్మల ప్రథమ సంతానం కళా ప్రపూర్ణ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రిగారు. ఆయన తమ్ముడు మధునాపంతుల సూరయ్య శాస్త్రి. సత్యనారాయణ శాస్త్రి గారు తన 14వ ఏట ఈ ఆంధ్రీకుటీరం స్థాపించారు. ఆంధ్రీ కుటీర లక్ష్యాలు%-% గ్రామంలో సాహిత్య చైతన్యం తీసుకురావడం, యువత దారి తప్పకుండా వారిని పఠనం వైపు, రచనల వైపు మళ్ళించడం, దళితులకు సంస్కృత విద్యాబోధన, అలాగే ఒక గ్రంథాలయ స్థాపన. ఆంధ్రీకుటీరం 1939లో 'ఆంధ్రి' అనే మాసపత్రికను ప్రారంభించింది. దీనికి పిఠాపురం ఆస్థాన కవి ఓలేటి వేంకట రామ శాస్త్రి సర్వాధ్యక్షులు. 'ఆంధ్రి' పత్రికకు చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి మొదలుకొని గుర్రం జాషువా వంటివారు తమ రచనలు పంపి ప్రోత్సహించారు. అయితే 42 సంచికలు మాత్రమే వచ్చాయి. రెండవ ప్రపంచ యుద్ధం కారణంగా పేపర్ కొరత మొదలైన సమస్యల వల్ల పత్రిక ఆగిపోయింది. 'ఆంధ్రి' పత్రిక ద్వారా ప్రసిద్ధులైన రచయితలను పరిచయం చేస్తూ మధునాపంతుల సంపాదక వ్యాసాలు రాశారు. అవి అనంతర కాలంలో శతాధిక రచయితల సమాచారంతో 'ఆంధ్ర రచయితలు' అనే ప్రామాణిక గ్రంథంగా విడుదలయ్యింది. మీ పెద్దనాన్నగారికి మీరు సాహిత్య వారసులు అనుకోవాలా? మీ కుటుంబంలో మరెవరైనా సాహిత్య సృజన చేసినవారున్నారా? ఆస్తికైతే ప్రత్యకించి వారసులు ఉంటారు. కానీ సాహిత్యకారులకు ఆ రంగంలో విశేష కృషి చేస్తున్న వారంతా వారసులే. నా వరకు నేను భాషా ప్రవీణ చదువుకుని పండిత శిక్షణ పొంది తెలుగు ఎంఏ చేసి మూడు దశాబ్దాలు తెలుగు పండితుడుగా పనిచేసిన వాడినే. కుటుంబ వాతావరణం, సంస్కృతాంధ్రాలు చదివి ఉండడం నన్ను సాహిత్యంవైపు, తెలుగు పండితుడిగా ఉద్యోగం వైపు ప్రోత్సహించాయి. పద్యం రాయడం మొదలుపెట్టిన రోజుల్లో పెద నాన్నగారి 'ఆంధ్ర పురాణం' చేతికొచ్చింది. రాస్తే పెద్దనాన్నగారిలా పద్యం రాయాలి. లేకపోతే ఊరుకోవాలి. కానీ ఊరుకోలేకపోయాను. వచన కవిత్వం వైపు మళ్లాను. 70%-%80 దశకాలలో కాకినాడలో గొప్ప సాహిత్య వాతావరణం ఉండేది. సోమ సుందర్, అద్దేపల్లి వంటి వారు ఉత్సాహభరితంగా సాహిత్య కార్యక్రమాలు చేసేవారు. వాటిలో పాల్గొనడం నాకు మరింత స్ఫూర్తినిచ్చింది. అప్పుడప్పుడు నేను రాసిన వచన కవిత్వం పత్రికల్లోనూ, ప్రత్యేక సంచికల్లోనూ ప్రచురణ కావడం మరింత ప్రోత్సాహాన్ని అందించింది. మధునాపంతుల కుటుంబంలో సత్యనారాయణశాస్త్రి గారి మూడవ కుమారుడు మధునామూర్తి జర్నలిస్టుగా ఉద్యోగం చేస్తున్నాడు. వ్యాస రచనలు చేశాడు. మా చిన్నమ్మాయి మధునాపంతుల (ఆకొండి) రత్న కళిక కవిత్వం రాయడమే కాక 'ఆంధ్రి' పత్రికలపై పరిశోధన చేసి యంఫిల్ పట్టా పొందింది. మా తండ్రి 'మూక పంచశతి'ని అనువాదం చేసి 'దేవీ నవతి' పేరుతో ప్రకటించారు. మా తాతగారు 1927 లోనే ఆ కొండి రామమూర్తి గారి ఆయుర్వేద జీవితం మీద పెద్ద పుస్తకం రాశారు. ఆ విధంగా సత్యనారాయణ శాస్త్రి గారికి పూర్వమే సాహిత్య సృజన దిశగా అడుగులు వేసిన కుటుంబం మాది. ప్రతి ఏటా ఒక సీనియర్ రచయితకి, ఇద్దరు కొత్త వారికి మీరు కథా గౌరవ పురస్కారం ఇస్తున్నారు. దీని నేపథ్యం ఏమిటి? ఎంపిక బాధ్యత ఎవరిది? అలాగే ఆంధ్రీకుటీరం ఇస్తున్న ఇతర పురస్కారాల గురించి చెప్పండి? మా కుటుంబాలకే చెందిన మధునాపంతుల వెంకటేశ్వర్లు మధుశ్రీలు పేరుతో కవితలు, కథలు రాసేవారు. ఆయన కుమారుడు కిరణ్ మధునాపంతుల సాఫ్ట్వేర్ రంగానికి చెందిన పారిశ్రామికవేత్త. ఆయన తన తండ్రి మరణానంతరం ఏటా 'కథా గౌరవం' అనే పేరుతో ఇద్దరు సీనియర్లకు రూ.20,000 చొప్పున ఒక కొత్త కథా రచయితకు రూ.10,000 చొప్పున నగదు బహుమతి ఇచ్చి సన్మానిస్తున్నారు. ఇక ఆంధ్రీకుటీరం పురస్కారాల మాటకొస్తే ఏటా మధునాపంతుల వారి జయంతులు, వర్ధంతులు జరుపుతాం. కవి పండితులను గౌరవిస్తాం. అలాగే రామకృష్ణ కవుల సాహిత్య సమాలోచన సభలు జరుపుతాం. అవధాన రంగానికి చెందిన వారిని గౌరవిస్తాం. ఆచార్య బేతవోలు రామబ్రహ్మం (పద్యకవిత్వం), దర్భశయనం శ్రీనివాస ఆచార్య (వచన కవిత్వం) మొదటి పురస్కారాలను అందుకున్నారు. ఇక పురస్కారాల ఎంపికకు ప్రత్యేకమైన జ్యూరీ అంటూ ఏమీ ఉండదు. మా కుటుంబాలలో చాలామంది మంచి చదువరులు ఉన్నారు. మేమే వీలైనప్పుడల్లా సేకరించి చదువుకొని ఒకరి అభిప్రాయాలు ఒకరు పంచుకొని నలుగురు ఐదుగురిని ఎంపిక చేస్తాం. కిరణ్ మధునాపంతుల, నేను ఒక నిర్ణయానికి వచ్చాక ప్రకటిస్తాం. కొందరు మిత్రులు 'ఫలానా రచయితలు మీ దృష్టికి వచ్చారా' అని అడిగినప్పుడు ఆ పుస్తకాలు మా దగ్గర లేకపోతే డబ్బు పంపి తెప్పించుకుని, చర్చించుకుని ఒక నిర్ణయానికి వస్తాం. ఈ మధ్య మీరు ఈ ఆంధ్రీ కుటీరంలో ప్రారంభించి 'రత్నప్రభ' గ్రంథాలయం గురించి చెప్పండి? రత్న ప్రభా గ్రంథాలయం 2024 జనవరిలో ప్రారంభించాం. కవి, రచయిత మిత్రులు కొందరు వదాన్యులు ఇప్పటికీ 12 వేలకు పైగా పుస్తకాలు వితరణ చేశారు. ఈ గ్రంథాలన్నీ సంరక్షించడానికి ఒక సువిశాలమైన గదిని, లైబ్రేరియన్‌ను ఏర్పాటు చేశాం. పరిశోధకులు, కవులు వస్తే వారు ఉండడానికి మంచి గది ఏర్పాటు చేశాం.

# అండమాన్ సముద్రంలో చమురు నిక్షేపాలు

వేద న్యూస్ డెస్క్ :



చమురు దిగుమతుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం దేశంలోనే చమురు, గ్యాస్ ఉత్పత్తి పెంచేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ప్రభుత్వ రంగంలోని ఓఎన్‌జీసీ, ఆయిల్ ఇండియా లిమిటెడ్ (ఓఐఎల్).. తొలి దశలో అండమాన్, నికోబార్ ద్వీపాల్లోని లోతట్టు సముద్ర జలా లు సహా మహానది, సౌరాష్ట్ర, బెంగాల్ బేసిన్స్‌లో చమురు, సహజ వాయువు నిక్షేపాల కోసం వచ్చే ఏడాది కొన్ని కొత్త బావులు తవ్వబోతున్నాయి. కాగా అండమాన్‌కు దగ్గరలో ఉన్న మయన్మార్, ఇండోనేషియా సముద్ర జలాల్లో ఇప్పటికే పెద్దమొత్తంలో చమురు, గ్యాస్ నిక్షేపాలు బయటపడ్డాయి. అండమాన్ సముద్ర జలాల్లోని భూప్రాంతం కూడా మయన్మార్, ఇండోనేషియా సముద్ర భూతలాన్ని పోలి ఉంటుంది. దీంతో మన ప్రాంతంలో నూ భారీగా చమురు, గ్యాస్ నిక్షేపాలు బయటపడే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. మరోవైపు ఈ ప్రాంతాల్లో చమురు అన్వేషణ కోసం రూ.3,200 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతినిచ్చిందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అండమాన్‌లో 37.1 కోట్ల టన్నుల నిక్షేపాలు: అండమాన్ ప్రాంతంలో భారత ఇంధన ముఖ చిత్రాన్నే మార్చివేసే భారీ చమురు, గ్యాస్ నిక్షేపాలు ఉన్నట్టు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇటీవల ప్రకటించారు. ఈ నిక్షేపాలు 31.7 కోట్ల టన్నుల వరకు ఉంటాయని ఇప్పటికే అంచనాలు వినిపిస్తున్నాయి. ఇది గత ఏడాది మన దేశం దిగుమతి చేసుకున్న 24.24 కోట్ల టన్నుల కంటే ఇది 7.46 కోట్ల టన్నులు ఎక్కువ. చమురు, గ్యాస్ అన్వేషణకు వీలుగా 2022లో కేంద్ర ప్రభుత్వం అండమాన్ సముద్ర ప్రాంతంలోని దాదాపు 10 లక్షల చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని స్వేచ్ఛా మండలంగా ప్రకటించింది. బీపీ భాగస్వామ్యం: అండమాన్ సముద్ర జలాల్లో ఎక్కడ బావులు తవ్వాలి? వాటి ఫలితాల అన్వేషణలో బ్రిటిష్ పెట్రోలియం (బీపీ).. ఓఎన్‌జీసీ, ఆయిల్ ఇండియాలకు సహకరిస్తుంది. ఈ పరీక్షా ఫలితాల ఆధారంగా ఈ ప్రాంతంలో చమురు, గ్యాస్ ఉత్పత్తి హక్కులు ఏ కంపెనీకి ఇవ్వాలనే విషయాన్ని ప్రభుత్వం నిర్ణయిస్తుంది. పరీక్షా ఫలితాలు ఆశాజనకంగా ఉంటే, అందులో బీపీ కంపెనీ కూడా వాటాదారుగా చేరే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే పర్యావరణ అనుమతులు, భారీ ఖర్చులు ఇందుకు ప్రతిబంధకంగా మారే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# ట్రంప్ నిర్ణయంతో ఐటీ షేర్లు కుదేల్.. సూచీలకు భారీ నష్టాలు..

**వేద న్యూస్ డెస్క్:**




హెచ్1బీ వీసాల ఫీజును అమాంతంగా పెంచేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఐటీ సెక్టార్‌పై తీవ్ర ప్రభావం చూపనుందనే అంచనాలతో దేశీయ సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. ఐటీ రంగంలో అమ్మకాలు వెల్లువెత్తడంతో స్టాక్ మార్కెట్లు రోజంతా నష్టాల్లోనే కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లు సానుకూలంగానే చలించినప్పటికీ ఐటీ స్టాక్స్ వెనక్కి లాగడంతో దేశీయ సూచీలు నష్టాలను చవిచూశాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతోనే రోజును ముగించాయి.గత శుక్రవారం ముగింపు (82, 626)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 500 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఏ దశలోనూ కోలుకోలేదు. సోమవారం సెన్సెక్స్ 81, 997 - 82, 583 శ్రేణి మధ్యలో కదలాడింది. చివరకు సెన్సెక్స్ 466 పాయింట్ల నష్టంతో 82, 159 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 124 పాయింట్ల నష్టంతో 25, 202 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ఎనర్జీ, హడ్కో, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎన్‌బీసీసీ షేర్లు లాభాలను ఆర్జించాయి. ఎంఫసిస్, ఎల్ అండ్ టీ మైండ్ ట్రీ, కోఫోర్జ్ లిమిటెడ్, పెర్సిస్టెంట్, సయింట్ షేర్లు నష్టాల బాటలో నడిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 394 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 174 పాయింట్లు దిగజారింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.31గా ఉంది.

# స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు..మీ నగరంలో రేట్లు ఇలా

**వేద న్యూస్ డెస్క్:**

దేశంలో బంగారం, వెండి ధరలు ఎల్లప్పుడూ మార్కెట్‌లో హాట్ టాపిక్‌గా ఉంటాయి. నిన్నటితో పోల్చుకుంటే ఈరోజు ఉదయం నాటికి వీటి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో నేడు (సెప్టెంబర్ 22, 2025) ఉదయం 6:15 గంటల నాటికి, హైదరాబాద్, ముంబైలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాములకు రూ.10 తగ్గి రూ.1,12,140కి చేరగా, 22 క్యారెట్ 10 గ్రాములకు రూ.1,02,790కి చేరింది. మరోవైపు వెండి కిలో ధర హైదరాబాద్, కేరళలో రూ.100 తగ్గి రూ.1,34,900కు చేరుకుంది. ఇదే సమయంలో ఇతర నగరాల్లో వీటి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ చూద్దాం.

బంగారం, వెండి ధరల తాజా అప్డేట్

భారతదేశంలోని వివిధ నగరాల్లో గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం 24 క్యారెట్ బంగారం (10 గ్రాముల) ధరలు ఇలా ఉన్నాయి. ఢిల్లీలో రూ.1,12,290, చెన్నైలో రూ.1,12,250, కోల్‌కతా, పూణేలో రూ.1,12,140, బెంగళూరు, వడోదరలో రూ.1,12,140. ఇక వెండి ధరల విషయానికొస్తే, బెంగళూరులో ఒక కిలోకు రూ.1,33,500గా ఉంది. హైదరాబాద్, చెన్నై, కేరళలో రూ.1,44,900గా, ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, పూణే, వడోదరలో రూ.1,34,900గా ఉన్నాయి. ఈ ధరలు నగరాలను బట్టి మారుతున్నాయి. బంగారం ధరలు ఢిల్లీలో అత్యధికంగా, కోల్‌కతా, పూణే, బెంగళూరు, వడోదరలో కొంచెం తక్కువగా ఉన్నాయి. వెండి ధరలు హైదరాబాద్, చెన్నై, కేరళలో ఎక్కువగా, బెంగళూరులో తక్కువగా ఉన్నాయి. ఈ ధరలు మార్కెట్ పరిస్థితులను బట్టి ఎప్పటికప్పుడు మారుతుంటాయి.

# జీఎస్టీ తగ్గింపు తర్వాత ఈ బైక్‌లపై భారీ తగ్గింపు

**వేద న్యూస్ డెస్క్:**



భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న మోటార్ సైకిల్, హీరో స్ప్లెండర్ ప్లస్ ఇప్పుడు గతంలో కంటే చౌకగా లభిస్తుంది. జీఎస్టీ 2.0 అమలు తర్వాత బైక్ ధర భారీగా తగ్గింది. ఇది సగటు వినియోగదారునికి మరింత సరసమైనదిగా మారింది. మీరు ఈ పండుగ సీజన్‌లో కొత్త బైక్ కొనాలని ప్లాన్ చేస్తుంటే ఇది సరైన అవకాశం. జీఎస్టీ తగ్గింపు తర్వాత కొత్త ధర: హీరో స్ప్లెండర్ ప్లస్ గతంలో 28 తో రూ.80,166 కు అందుబాటులో ఉండేది. ఇప్పుడు ఈ పన్నును 18 కు తగ్గించారు. ఫలితంగా కస్టమర్లు ఇప్పుడు ఈ బైక్‌ను కేవలం రూ.73,764 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) ప్రారంభ ధరకు కొనుగోలు చేయవచ్చు. దీని అర్థం ఈ ప్రసిద్ధ బైక్‌పై రూ.6,402 ప్రయోజనం లభించనుంది. హీరో స్ప్లెండర్ ప్లస్ డిజైన్ ఎల్లప్పుడూ సరళంగా, క్లాసిక్‌గా ఉంటుంది. అన్ని వయసుల వారిని ఆకట్టుకుంటుంది. కొత్త మోడల్ మెరుగైన గ్రాఫిక్స్, డ్యూయల్-టోన్ కలర్ ఆప్షన్‌లను కలిగి ఉంది. వీటిలో హెవీ గ్రే విత్ గ్రీన్, బ్లాక్ విత్ పర్పుల్, మ్యాట్ షీల్డ్ గోల్డ్ ఉన్నాయి. దీని కాంపాక్ట్ బాడీ, లైట్ వెయిట్ నగరం, గ్రామీణ ప్రాంతాలలో సులభంగా మారడానికి వీలు కల్పిస్తాయి. ఇంజిన్, మైలేజ్: హీరో స్ప్లెండర్ ప్లస్ 97.26 ఫేజ్-2 కంప్లైంట్ ఎయిర్-కూల్డ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఈ ఇంజిన్ 8.02 పవర్, 8.05 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 4-స్పీడ్ గేర్‌బాక్స్‌తో జతచేసి ఉంటుంది. దీని గరిష్ట వేగం గంటకు 87 కి.మీ. దీని అతిపెద్ద హైలైట్ దాని ఇంధన సామర్థ్యం. ??ఇది 70- 80 కి.మీ.పీ.ఎల్ వరకు ఉంటుంది. ఇది భారతదేశంలో అత్యంత ఇంధన-సమర్థవంతమైన కమ్యూటర్ బైక్‌లలో ఒకటిగా నిలిచింది. హీరో స్ప్లెండర్ ప్లస్ తో పాటు, భారతీయ ద్విచక్ర వాహన మార్కెట్ వివిధ రకాల బైక్‌లను అందిస్తుంది. వివిధ కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా ఎంపికలను అందిస్తుంది. %ఒఖా% రైడర్ ధరలు రూ.87,625 నుండి ప్రారంభమవుతాయి. ఇప్పుడు ధరలు తగ్గింపు తర్వాత రూ.7,700 వరకు ఆదా చేసుకోవచ్చు. బడ్జెట్ రైడర్లకు హీరో డీలక్స్ కూడా మంచి ఎంపిక కావచ్చు. జీఎస్టీ తగ్గింపు తర్వాత దీని ప్రారంభ ధర రూ.60,738, ఇది రూ.5,805 వరకు తగ్గింపుతో లభిస్తుంది. అదే సమయంలో 125%ఎఎ% విభాగంలో నమ్మకమైన ఇంజిన్, సౌకర్యవంతమైన పనితీరుతో కూడిన హోండా షైన్ 125 రూ.85,590 నుండి ప్రారంభమవుతుంది. వినియోగదారులు రూ.7,443 వరకు ఆదా చేస్తారు. అతిపెద్ద ప్రయోజనం హోండా 125 పై కనిపిస్తుంది. ఇది రూ.93,247 నుండి ప్రారంభమై రూ.8,447 వరకు తగ్గింపుతో అందిస్తుంది.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073